



కున్నాము. షాపుల్లో కూడా బేరం చేయడం మోసం వున్నది. జపాన్ షాపుల్లో అలాటి దెక్కడా కనిపించలేదు. హోటల్లో బోయ్‌ని టైమడిగితే కూడ కసరి కొట్టి వట్లుండేది వాడి జవాబు.

హాంకాంగ్‌లో రెండు రోజులు గడిపి సింగపూర్ చేరాము. మా యాత్రలో చివరి భాగమది.

## సింగపూర్

సింగపూర్ సిటీ చాలా అందంగా-అతి పరిశుభ్రంగా వుంది. ముఖ్యంగా రోడ్ల మీద మన దేశంలోలా ఏ చెత్త కాగితాలైనా యిష్టం వచ్చినట్లు నిర్లక్ష్యంగా పడేస్తే అక్కడి గవర్నమెంటు ఫైన్ వేస్తుందట. అందువల్ల అక్కడి ప్రజలు ఏమైనా పారవేసే వస్తువులు, చిన్న కాగితం ముక్కయినా సరే నిర్ణీత ప్రదేశంలో వేయడానికి అలవాటు పడ్డారు. మన గవర్నమెంటుకూడ అలాటి చర్యలు తీసుకోవడానికి, ప్రజలు పాటించడానికి అలవాటు పడితే ఎంత బాగుండును!!....

మేము విజిట్ చేసిన అన్ని ప్రదేశాల్లో కూడ ఏ విధమైన జంతువులను రోడ్డుమీద చూడలేదు.

సింగపూరులో యించుమించు అన్ని దేశాల వస్తువులు అనువైన ధరలకు దొరుకుతాయి. మంచి షాపింగ్ సెంటర్ సింగపూరు. అందువల్లనే ట్రేడ్వింగ్స్ వారు మా టూర్‌లో చివరి భాగం సింగపూర్ అన్నారనుకుంటాను. మొత్తం మీద వారు అన్నిచోట్ల మంచి ఏర్పాట్లు చేశారు. ఇండో-నిప్పన్ సొసైటీ వారు యిలా ఏర్పాటు చేసిన జపాన్ టూర్‌లో మొదటి గ్రూపు మేమేననుకుంటాను. కొన్ని చిన్న చిన్న చికాకులున్నా మొత్తంమీద అనుకోకుండా బయల్దేరిన నాయీ జపాను యాత్ర బాగానే జరిగింది. సింగపూర్‌లోని టైగర్ బామ్ కొండల్లోని రంగులు, శిల్పాలు, చిత్రాలు చూడతగిన దృశ్యాలు....మా గ్రూపంతా చాలా వరకు సింగపూరులోనే షాపింగ్ చేసుకుని మద్రాసు చేరుకున్నాము.

P.115